సీసీఐ పునరుద్ధరణ బాధ్యత పాలకులదే!

- ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమను ప్రారంభించాలి
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వక్తల పిలుపు

మన తెలంగాణ/విద్యానగర్: ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ పునరుద్ధరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని వివిధ పార్టీల ప్రతినిధులు కోరారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం సీసీఐ పునరుద్ధరణ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం (టాస్క్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎర్రోజు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సిసిఐ ఆదిలాబాద్ సాధన కమిటీ సభ్యులు, నిర్వాసితులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, మేధావులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ఆదిలాబాద్ సిసిఐ పరిశ్రమను వెంటనే తెరిపించాలని, ఈ దిశగా జరిగే ఉద్యమానికి జన సమితి పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని చెప్పారు. ప్రకటిస్తుందని తెలిపారు. సిసిఐ పరిశ్రమ పునరుద్ధరన కోసం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరపడానికి తగిన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు అన్ని రకాల సౌకర్యాలు, వనరులు అందుబాటులో ఉన్నాయని, ఇతర ప్రాంతాలతో పోల్చితే అతి చౌకగా ఇక్కడ సిమెంట్ ఉత్పత్తి చేయవచ్చని వివరించారు. కొత్త కంపెనీ పెట్టాలంటే 40 నుంచి 50 శాతం పెట్టుబడి భూ సేకరణకు వెళుతుందని, ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమకు కావలసిన భూమితో పాటు వంద ఏళ్లకు సరిపడా 48 లక్షల మెట్రిక్ టన్నుల సున్నపురాయి అందుబాటులో ఉందనీ గుర్తు చేశారు. దక్షిణ భారతదేశంలో సిమెంట్ డిమాండ్ అత్యధికమని అందువల్ల ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు అవసరమన్నారు. మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ గత 12 ఏళ్ల నుంచి ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమను పునరుద్ధరించడానికి నిరంతరంగా కృషి చేస్తున్నానని చెప్పారు. తాము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రప్రభుత్వం అన్ని రకాల సహకారాలను అందిస్తామని, కొత్త పరిశ్రమలకు ఇచ్చే రాయితీలు అన్ని ఇస్తామని రాతపూర్వకంగా ఇచ్చినప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో సాక్షాత్తు కేంద్ర హోంమంత్రి అమిత్ షా పరిశ్రమ పునరుద్ధరణ కోసం ప్రజలకు ఇచ్చిన హామీ అమలుకు ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. ప్రస్తుతానికి కేంద్ర ప్రభుత్వంపైన నిందలు వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపనతో ఆదిలాబాద్ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమను తెరిపించే వరకు నిరంతర పోరాటం చేస్తామన్నారు.ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎప్పుడూ తెలంగాణ పైన కక్షపూరితంగానే వ్యవహరిస్తున్నదని, తెలంగాణ ఏర్పాటును సైతం ప్రధానమంత్రి అనేకసార్లు వ్యతిరేకిస్తూ మాట్లాడారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలకు బిజెపి చేసింది ఏమీ లేదని, పైగా విద్వేషపూరితంగా వ్యవహరిస్తు విభజన చట్టంలోని ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేస్తుందనీ విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ లో అనేక ప్రాజెక్టులకు నిధులు ఇస్తూ, రాజధాని ఏర్పాటు కోసం లక్ష కోట్ల రూపాయలను గ్రాంట్ గా ఇచ్చిందని, కనీసం తెలంగాణలో మూసివున్న పరిశ్రమలను తెరవడానికి సహకరించడం లేదని ఆరోపించారు. 8 మంది ఎంపీలను గెలిపిస్తే వారెన్నడు తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం మాట్లాడటం లేదని, పైగా ఆదిలాబాద్ ప్రజలు ఆదమరచి ఉంటే సిమెంట్ పరిశ్రమను సైతం కేంద్రం అంబానీ, అదానీలకు కట్టబెట్టే ప్రమాదం ఉందన్నారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవసాయ పురోభివృద్ధి కోసం ప్రజలకు ఆదాయాలు, కొనుగోలు శక్తి పెరగాలని, దానికోసం ప్రభుత్వాలు ప్రణాళికలు వేయాలి, కానీ ఉన్న పరిశ్రమలనే మూసివేసి ప్రజలను మరింత పేదరికంలోకి నెట్టేస్తున్నారని వాపోయారు. ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమను ఆరు నెలల్లో తెరిపించే బాధ్యతను బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు తీసుకోవాలని, కాదంటే రాజీనామా చేయాలని హితవు పలికారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమ పునరుద్ధరణ ఉద్యమంలో ముందు నుంచి ఉన్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పరిశ్రమలను తెగనమ్మే కుట్రలో భాగంగా ఆదిలాబాద్ పరిశ్రమను ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా కట్టబెట్టడానికి కుట్ర జరుగుతుందనీ ఆరోపించారు. సిమెంట్ పరిశ్రమకు 2000 కోట్ల మాత్రమే సరిపోతాయని, అవి కూడా పూర్తిస్థాయిలో అవసరం లేదని 500 కోట్లు ఇస్తే పరిశ్రమ పునరుద్ధరించబడుతుందని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 250 కోట్లు రూపాయలు కేటాయించలేరా అని ప్రశ్నించారు. పాలకులు ఒక్కో సభకు వందల కోట్ల రూపాయలు ఖర్చుతో ప్రచార ఆర్భాటాలు చేస్తున్నారని, మరి 6000 మందికి ఉద్యోగాలు కల్పించి, పదివేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించే ఈ పరిశ్రమను పునరుద్ధరించకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని నిలదీశారు. ఎన్ జి ఓ సంఘం మాజీ అధ్యక్షుడు కారం రవీందర్ రెడ్డి, ప్రొఫెసర్ రవీందర్ యాదవ్,సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నేత జేవీ చలపతిరావు, మాస్ లైన్ ప్రతినిధి నందిరామయ్య, ఏఐఎఫ్బి రాష్ట్ర కార్యదర్శి జోజి రెడ్డి, నవీన్, నాగరాజు, టాస్క్ ప్రతినిధులు ఎస్ వి సి ప్రకాష్, గుడిసె రూబీ స్టీవెన్ సన్ , పెద్దూరి వెంకన్న, మాధవ్, భాను దాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హయత్‌నగర్ కోర్టులో మౌలిక వసతుల కల్పనకు కృషి: ఎమ్మెల్యే దేవిరెడ్డి

మన తెలంగాణ/హయత్‌నగర్: హయత్‌నగర్ కోర్టులో అన్ని విధాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎల్బీనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్ బార్ అసోషియేషన్ సభ్యులు మరియు న్యాయవాదులు ఎదుర్కోంటున్న సమస్యలను మెరుగు పరచాలని కొరుతూ ఇచ్చిన వినతి పత్రం మేరకు శుక్రవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కోర్టును సందర్శించారు. కోర్టులో ఉన్న సమస్యలను న్యాయవాదులను అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్, రహదారులు, డ్రైనేజీ ,త్రాగునీటి పై ఆరా తీశారు. కోర్టుకు వచ్చే కక్షీదారులు, ప్రజలకు కావల్సిన మౌళిక వసతుల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్బంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి నిధులు వేచ్చించి దశల వారిగా కోర్టులో ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షుడు పల్లె లింగం గౌడ్, ప్రదాన కార్యదర్శి రామ్మోహన్, నాయకులు చేన్నగోని శ్రీధర్‌గౌడ్, బోడ బిక్షపతి, భాస్కర్‌సాగర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రేపు హైదరాబాద్ జిల్లా సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింట్ ఎంపిక పోటీలు

మన తెలంగాణ/హైదరాబాద్: హైదరాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాలురు, బాలికల (అండర్16) జిల్లా జట్ల ఎంపిక కోసం ట్రయల్స్ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం. శ్రీనివాస ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా జట్ల ఎంపిక ట్రయల్స్ ఈ నెల 23న ఉదయం 9 గంటలకు వనస్థలిపురంలోని ఎన్‌జీఓస్ కాలనీలో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్నామన్నారు. ఆసక్తి ఉన్న అర్హులైన క్రీడాకారులు నిర్ణీత సమయానికి గ్రౌండ్స్‌కు హాజరు కావాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28 నుంచి 30 వరకు సంగారెడ్డి జిల్లా బిహెచ్ ఇఎల్ ఎంఐజీలోని శ్రీ వాణీ విద్యా నికేతన్ పాఠశాలలో జరిగే 45వ సబ్ జూనియర్ అంతర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపా రు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 2011 జనవరి 2 లేదా ఆ తర్వాత జన్మించి ఉండాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 9490682199, 6304070944, 9440344853 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

యువకుడి ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులో

ఐదుగురు నిందితుల అరెస్టు



మన తెలంగాణ/నాంపల్లి: ఓ యువకుడి ఆత్మ హత్యకు ప్రేరేపించిన కేసులో ఐదుగురు నిందితులను మసాబ్‌టాంక్ పోలీసులు అరెస్టు చేసి జైలుకి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.... ఈనెల 20న తెల్లవారు జామున ఫస్ట్‌లాంసర్ నివాసి సోఫియన్ అలి (24)ను మరో ఐదుగురు స్నేహితులు కలిసి ఐదు లక్షల విలువైన ఆధునాతన బైక్‌ను సరదాగా తిరగడానికి కోనుగోలు చేశారు. తమ అవసరాల కోసం బైక్‌ను వారు ఉపయోగించుకుంటున్నారు. ఈ క్రమంలో ఫస్ట్‌లాంసర్ నివాసి సోఫియన్ ఆలి బైక్‌ను నడిపిస్తూ ప్రమాదానికి గురిచేశాడు. ఈ క్రమంలో బైక్ డామేజ్ అయింది. బండి రిపేర్ చేయించుకునేందుకు సుమారు 40 వేల ఖర్చు అవుతుందని, ఇంత మొత్తం తాను భరించలేనని అతను తన స్నేహితులకు చెప్పాడు. బండిని త్వరగా మరమ్మతులు చేయడం, లేదా తమకు వాపస్ చేయాలని వారు సోఫియన్ అలికి తీవ్ర స్థాయిలో వత్తిడీ పెంచారు. ఈ క్రమంలో రోజులు గడుస్తున్న కూడా సోఫియన్ అలి బైక్‌ను రిపేర్ చేయడం, లేదా తిరిగి వాపస్ ఇవ్వడం లేదు. దీంతో ఆగ్రహించిన వారు బైక్‌ను బాగు చేసి ఇవ్వు లేదా ! ఆత్మహత్యచేసుకో అంటూ ఖరఖండిగా చెప్పశారు. దీంతో తీవ్ర మానసిక క్షోభకు గురైన సోఫియన్ అలి తన ఆపార్ట్‌మెంట్ ఏడో ఫ్లోర్ మీద నుంచి కిందికి దూకేశాడు. కింద పడి తీవ్ర గాయాలతో నేల రక్తసిక్తమయ్యాడు. సమాచారం అందగానే పోలీసులు,స్థానికులు అతన్ని వెంటనే వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్చారు. స్థానిక మహావీర్ ఆస్పత్రికి తరలించగా, అనంతరం ఉస్మానియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడే చికిత్స పొందుతూ సోఫియన్ అలి మృతి చెందారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు మసాబ్ టాంక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ కేసు నమోదు చేసి తమ దైన శైలిలో దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో ఆత్మహత్యకు ప్రేరేపించిన మహమ్మద్ హంజాలా పాషా, మహమ్మద్ లాయఖ్, మహమ్మద్ ఇసాఖ్‌ఉద్దీన్, ముస్తాఫా ఖాన్, మహమ్మద్ నవాజ్, ఎండీ ఇమ్రాన్ ఖాన్‌లను అరెస్టు చేశారు.

మృతుడి సంబంధిత కుటుంబసభ్యుల ధర్నా

సోఫియన్ ఆలి ఆత్మహత్యకు పాల్పడ లేదని, వారి స్నేహితులే పై నుంచి కిందకి తోసేశారంటూ మృతుడి కుటుంబసభ్యులు ఆరోపించారు. వారిపై హత్య నేరం కింద కేసు నమోదు చేయాలంటూ మసాబ్‌టాంక్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేశారు.. తన పిల్లవాడు ఆత్మహత్య చేసుకోలేదని, ఇది ముమ్మాటికి హత్య అంటూ నిరసనకు దిగారు. తమ కొడుకు న్యాయం చేయాలి, నిందితులపై హత్య కేసు నమోదుచేయాలని వారు డిమాండ్ చేశారు. కొద్ది సేపు బాధితులు పీఎస్ ముందు హంగామ చేశారు. నిందితులపై కేసును హత్యకు నమోదుచేయాలన్నారు. ఈ విషయం గురించి వారు పోలీసులతో వాగ్వావాదాలకు దిగడం ఈ ప్రాంతం గందరగోళ పరిస్థితికి దారితీసింది, ఎట్టకేలకు పోలీసులు వారిని సమూదాయించి శాంతింపజేశారు. కేసు దర్యాప్తు ప్రాథమిక దశలో ఉందని, అసలు వాస్తవాలు త్వరలో వెలుగులోకి వస్తాయని పోలీసులు వివరించారు.

అదృశ్యమైన వృద్ధురాలు

నీటి సంపులో శవమై...



మనతెలంగాణ/బాలాపూర్: పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైన మహిళ ఒక్కసారిగా శవమై కనపించడంతో స్థానికంగా కలకలం నెలకొన్న సంఘటన మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..నాదర్‌గుల్‌లోని ఎల్లమ్మ క్వార్టర్స్‌లో నివాసం ఉండే కళమ్మ (62) అనే మహిళ బడంగ్‌పేట్, నాదర్‌గుల్ ప్రధానరోడ్డుపై గల పాంచజన్య స్కూల్‌లో ఆయాగా పనిచేస్తుంది.కాగా ఈ నెల 18వ తేదీన గత 3 రోజుల క్రితం కళమ్మ కనిపించడం లేదంటూ ఆమె కుటుంబ సభ్యులు మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ నేపధ్యంలో స్కూల్‌కు ఆనుకొని ఉన్న ఖాళీప్లాట్‌లో గల అసంపూర్తి భవన నిర్మాణానికి సంబంధించిన నీటి సంపులో గోనెసంచిలో కట్టి ఉన్న కళమ్మ మృతదేహాన్ని కనుగొన్న కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని సంపులో నుండి కళమ్మ మృతదేహాన్ని పోలీసులు వెలికి తీశారు.ఇదిలా ఉండగా కళమ్మ కనిపించకుండా పోయిన రోజే జీతం రావడంతో ఆమె వద్ద డబ్బులతో పాటు చెవులకు బంగారు కమ్మలు సైతం ఉన్నాయని,వీటి కోసం ఎవరైనా కళమ్మను హత్య చేశారా అన్న అణుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా స్కూల్‌కు మరోపక్క ఉన్న హాట్‌చిప్స్ దుకాణం నిర్వాహకులతో కళమ్మ చివరిసారి మాట్లాడినట్లుగా సిసిటివి ఫుటేజ్‌లో రికార్డు అయ్యిందని,పోలీసులు సమగ్ర దర్యాప్తు జరిపి కళమ్మ మృతి వెనుక అసలు కారణాలను వెల్లడించాలని ఆమె కుటుంబ సభ్యులతో పాటు పలువురు స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోంది

అవసరమైతే అరెస్టు చేస్తాం: కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్

మనతెలంగాణ /సిటీ బ్యూరో/మాదాపూర్: ఇనార్బిట్‌మాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నిందితుడిపై కఠిన చర్యలు తప్పవని కూకట్‌పల్లి డిసిపి రితిరాజ్ స్పష్టం చేశారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని, నిబంధనల మేరకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ నెల 16వ తేదీన ఇనార్బిట్‌మాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒడిశా రాష్ట్రానికి చెందిన భారతి ముఖి మృతిచెందిన విషయం తెలిసిందే. ర్యాష్‌గా కారు నడిపి యువతి మృతికి కారణమైన ఎపికి చెందిన జనసేన ఎంపి లింగమనేని రమేష్ కుమారుడు సంజూష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అన్ని పరీక్షలు నిర్వహించారు. ఎంపి కుమారుడైనందు వల్లే అరెస్టు చేయలేదని ఆరోపణలు రావడంతో డిసిపి రితి రాజ్ వివరాలు వెల్లడించారు. సంజూష్‌పై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 106(1) కింద కేసు నమోదు చేశామని తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనం డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని మద్యం, డ్రగ్స్ పరీక్షలు నిర్వహించామని, పరీక్షల్లో నెగెటివ్ ఫలితాలు వచ్చాయని తెలిపారు. తర్వాత నిందితుడి రక్త నమూనాలను సేకరించి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు పంపించామని తెలిపారు. కారును సీజ్ చేసి ఎంవీఐ తనిఖీకి పంపామని, ఎంవీఐ నివేదిక రావాల్సి ఉందని, అది కూడా దర్యాప్తులో కీలక ఆధారంగా పనిచేస్తుందని తెలిపారు. సెక్షన్ 106(1) కింద నమోదైన నేరానికి గరిష్ఠంగా ఐదేళ్ల శిక్ష విధించే అవకాశం ఉన్నందున, ఏడేళ్లలోపు శిక్ష పడే నేరాల్లో అరెస్ట్ అవసరమా? లేదా? అనే అంశాన్ని బిఎన్‌ఎస్ సెక్షన్ 35 ప్రకారం పరిశీలించాల్సి ఉంటుందని తెలిపారు. అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించిన తర్వాత నిందితుడిని అరెస్ట్ చేయాల్సిన అవసరం కనిపించలేదని, బిఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 35 కింద నోటీసు జారీ చేసి దర్యాప్తుకు సహకరించాలని ఆదేశించినట్లు డిసిపి రితిరాజ్ పేర్కొన్నారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని ఎంవీఐ నివేదికతో పాటు ఇతర ఆధారాలను సేకరించి పరిశీలిస్తామని తెలిపారు. తదుపరి దర్యాప్తులో అరెస్ట్ అవసరమని తేలితే, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా SBI
హోమ్ లోన్ సెంటర్- హిమాయత్‌నగర్, 2వ అంతస్తు, ఇం.నెం.3-6-263, 264, సిసిఐఎల్ స్టెర్లింగ్ బిల్డింగ్, హిమాయత్ నగర్, మెయిన్ రోడ్, హైదరాబాద్- 500029. ఇ-మెయిల్ ఐడి : sbi.17894@sbi.co.in

తేది: 21.08.2026

అనుబంధము-IV A (రూల్ 8(6) లోని నిబంధనలను చూడుము)

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో చదవబడు నిబంధనల క్రింద బ్యాంకుకు తనఖాపెట్టిన/చార్జ్ చేయబడిన స్థిరాస్తుల అమ్మకం. ... తేది : 21.08.2026 నాటికి రూ. 52,43,246/- ... + తేది : 21.08.2026 నుండి ... శ్రీమతి వేలూరు జ్యోతి భర్త వేలూరు లక్ష్మీనారాయణ, నెం. ప్లాట్ నెం. 51, రాఘవేంద్ర నగర్, వర్షరాఘవ్, ... ఘట్‌కేసర్, రంగారెడ్డి, తెలంగాణ -500098. రెసిడెన్షియల్ ప్లాట్ నెం.1, తూర్పు భాగం, సర్వే నెం. 67/యు మరియు 73/ఎ, కాచివాని సింగారం గ్రామం ... ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, పిన్‌కోడ్-500088 ... "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో" "అది అలాగే" ... తేది: 25.09.2026న అమ్మబడును.

హోమ్ లోన్ ఖాతా నెం. 39028968585

సురక్షా లోన్ ఖాతా నెం. 39033754065

స్థిరాస్తుల వివరణ, రిజర్వు ధర, డిపాజిట్ చేయవలసిన బయానా, వేలం తేది & సమయం మరియు బిడ్డు పెంపుదల మొత్తం వివరాలు దిగువ తెలుపబడినవి.

ఆస్తి వివరణ: ఎస్‌ఆర్‌వో నారపల్లి పరిధిలో, మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, కాచివాని సింగారం గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద 1200 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, మొత్తం 150 చ.గజాలు లేదా 125.4 చ.మీ. విస్తీర్ణం, సర్వే నం. 67/యు మరియు 73ఎ లో వద్ద లేదా నివాసిత ఇంటి నెం. 1 తూర్పు భాగం యావత్తు **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.2 తూర్పు భాగం, **దక్షిణం:** పొరుగు భూమి, **తూర్పు:** 25 అడుగుల వెడల్పు రోడ్, **పడమర :** ప్లాట్ నెం.1 పడమటి భాగం (ఉత్తర వైపు) & ప్లాట్ నెం.1 పడమటి భాగం (దక్షిణ వైపు).

రిజర్వు ధర: రూ. 59,08,000/- బయానా: రూ.5,91,000/- వేలం తేది: 25.09.2026
వేలం సమయం : మ.12.00 గంట నుండి మ. 03.00గం వరకు. బిడ్ పెంపుదల రూ.25,000/-
ఆస్తి తనిఖీ తేది & సమయం: 23.09.2026 వరకు ముందస్తు అనుమతితో ఉ.11.00 గంల నుండి సా.04.00 గంల వర్కు
బయానా దాఖలుకు తేది : బయానాను 24.09.2026న సా.04.00 గం.లలోగా తప్పనిసరిగా దాఖలు చేయాలి

బయానా చెల్లింపు: బిడ్డర్లు తమ మొబైల్ నెం.మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగిస్తు https://BAANKNET.com లో తమంతట తాము నమోదు కావలెను. ... (i.e. NEFT/Transfer/UPI/Net Banking) ... (=EMD మొత్తం) ...

గమనిక : పైన పేర్కొన్నటికి కాగోరు కొనుగోలుదారులు వేలంలో పాల్గొనే ముందు తమ సొంత స్వతంత్ర విచారణలు చేసుకోవలసిందిగా సూచించబడుతున్నారు.
1. అమ్మకం యొక్క ఇతర నిబంధనలకు సంబంధించి తదుపరి వివరాలు లేదా ఏదేని స్పష్టీకరణల కొరకు కాగోరు బిడ్డర్లు **అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌ఎల్‌సి హిమాయత్ నగర్, హైదరాబాద్ -500029,** పై సంప్రదించవచ్చును, బిడ్డర్లు బ్యాంకు వారి అధీకృత అధికారి సెల్ నం.లు 7331134966 లేదా 9100070236 పై సంప్రదించవచ్చును Help line +918291220220, e-mail-support.BAANKNET@psballiance.com, వారిని కూడా ఇ-వేలం తేదీ కంటే ముందుగా సంప్రదించవలెను.
2. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్స్ వారి వెబ్‌సైట్ 1. https://bank.sbi/, www.sbi.co.in, 2. https://BAANKNET.com లలో ఏర్పాటు చేయబడిన లింక్ రిఫర్ చేయగలరు.
3. గమనిక : ఇ-వేలం తేదీలోగా పూర్తిగా బకాయి మొత్తాలను చెల్లించనిచో పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణము యొక్క రుణగ్రహీత/హామీదారులకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.
4. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద పేర్కొనబడిన రూల్స్/నిబంధనలకు లోబడి అమ్మకం నిర్వహించబడుతుంది.

తేది : 21.08.2026 / ప్రదేశం : హైదరాబాద్ — అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ టి.వెంకట్ రామ్‌రెడ్డి మరియు టి. విజయలక్ష్మి రిజిస్టర్ సేల్ డీడ్ నెం.2986/2013 ప్రకారం రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి సర్కిల్, జిహెచ్ఎంసి పరిధిలో ... గ్రామం వద్ద గల సర్వే నెం.14, 20, 21, 22 & 23 లో ... చ.గ.ల భూమి ... 120 చ.అ.ల ఒక కారు పార్కింగ్ ఏరియా మరియు కామన్ ఏరియాతో కలిపి సూపర్ బిల్టప్ ఏరియా 1834 చ.అ.లతో పాటు, ... ఫ్లాట్ నెం.626 యందుకు ఉమ్మడి యజమానులుగా ఉన్నారు. పైన తెలిపిన టి. విజయ లక్ష్మి తేది : 26.03.2016న మరణించారు. ఆమె భర్త టి. వెంకట్‌రామ్‌రెడ్డి కుమార్తెలు సి.కవిత మరియు కౌసల్ మమత గంగిడి చట్టబద్ధవారసులుగా ఉన్నారు. ఈ ముగ్గురు మినహా ఆమెకు ఇతర చట్టబద్ధవారసులు ఎవ్వరూ లేరు. ... ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 7 రోజుల్లోగా దిగువ సంతకందారుని వద్దకు వెళ్ళవలెను ...

సం/- టి.ఎస్. శ్రీనివాసులు, న్యాయవాది, మెస్సర్స్ శ్రీ లీగల్ అసోసియేట్స్, నెం.303, ... దారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్- 500082, సెల్: 9848148999, Sreelegalassociates@gmail.com

IN THE COURT OF THE PRI : JUNIOR CIVIL JUDGE : AT SIDDIPET.
I.A.NO. 18 OF 2023 IN O.S.NO. 23 OF 2016
Between:
Polreddy Janamma ...Petitioner/plaintiff.
AND
Polreddy Devendramma and others ...Respondents/ defendants
To,
Polreddy Dharani D/o Late Ramchandra Reddy, Age: 32 years, Occ: Household R/o H.No. 2-67/1 Duddeda village of kondapak mandal, Dist : Siddipet. ...Respondent .No.4
NOTICE
Please take notice that, Petitioner/ Plaintiff filed suit for partition and separate possession. Suit was dismissed for default, petitioner filed petition for restoration of suit vide I.A No. 18 of 2023. the Hon,ble court posted the case on 27-08-2026 for your appearance. You are hereby required to appear on that day at 10.30 a.m. either in person or through advocate, in the above said court , failing which the matter will be decided exparte in your absence.
//By order of the court //
B.RAVINDER REDDY, Advocate, SIDDIPET

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకము నకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ ఎల్ఐసి హెచ్‌ఎఫ్‌ఎల్, హిమాయత్‌నగర్ బ్రాంచ్ వారు ఫైల్ నెం.7001030006873 ప్రకారం దరఖాస్తుదారు శ్రీ పి. నితిన్ నెహ్రూకు గృహరుణము ఇచ్చుటకు పరిశీలించుటకు ప్రతిపాదించున్నారు. హైదరాబాద్, అంబర్‌పేట్, బాఘ నగర్ వద్ద గల 110 చ.గ.ల విస్తీర్ణం, మెగా సిటీ నెం.3871 ఇం.నెం. 2-3-529/1/ఎ/13/1 (పాత నెం. 2-3-145011/7/1) గల ఇంటి పోర్షన్‌ను తనఖా పెట్టదలచినారు. ... శ్రీ ఎస్. ప్రణయ్ పేరున శ్రీ. ఎస్. రమేష్ పేరున ఆమలు చేయబడిన ఒరిజినల్ రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ దాక్యుమెంట్ నెం.3090/02, తేది : 24.10.02 ను పోగొట్టుకున్నారు/ పోయినది దాని ఆచూకీ తెలియలేదు.
సదరు ఆస్తి సరిహద్దులు : ఉత్తరం : పొరుగువారి ఇల్లు, దక్షిణం : ఇం.నెం.2-3-529/1/ఎ/13/1 యొక్క పోర్షన్, తూర్పు : జిఎస్‌పి కాలేజ్ ప్రహరీగోడ మరియు పడమర : 30' వెడల్పు రోడ్డు.
ఎవరేని వ్యక్తి/ క్లెయిముదారులు సదరు దాక్యుమెంట్లు కలిగియుంటే వాటిని 15 రోజులలోగా మాకు అందజేయవలెను. ...
సం/- బి. నాగేందర్ రావు, అడ్వకేట్ & నోటరీ, కార్యాలయము : 128/సి, ఎస్.ఆర్. నగర్ కాలనీ, హైదరాబాద్-500 038, టి.ఎస్. (మొబైల్): 9391011961

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకాన్ని మరియు సంబంధితు లందరికీ ఇందుమూలంగా హెచ్చరించడ మేమనగా, నా క్లయింట్లు 1) శ్రీమతి రమాదేవి మూల తండ్రి లేట్ శ్రీ బాబు భాస్కర్ భర్త శ్రీ ఎం.హేమంత్ కుమార్ మరియు శ్రీమతి పలిమట్ల అనురాధ భర్త శ్రీ పి.శ్రీనివాస్ గౌడ్, శ్రీ బాబు భాస్కర్ యొక్క కుమార్తెలు అయివున్నారు. అతని జీవిత కాలంలో హయత్‌నగర్, ఎస్ఆర్‌వో కార్యాలయంలో రిజిస్టర్ చేయబడిన దాక్యుమెంట్ నెం. 1041/1973లో రిజిస్టర్ అయిన రిజిస్టర్ సేల్ డీడ్ తేది : 10.08.1973 ప్రకారం హైదరాబాద్ ఈస్ట్ హైదరాబాద్ తాలూకా, లాలాగూడ గ్రామం వద్ద గల సర్వే నెం.120/2-బిలో 306.0 చ.గ.ల విస్తీర్ణం ప్లాట్ నెం.5, హౌస్ నెం.1-46 గల భూమి యావత్తును దాని చట్టబద్ధమైన యజమానుల నుండి కొనుగోలు చేసినారు మరియు ప్లాట్ నెం.888/13/12/బి5/91, తేది : 09.04.1991లో పర్మిట్ నెం.346/51 ప్రకారం అవసరమైన అనుమతి పొందడం ద్వారా దానిపై గృహాన్ని నిర్మించినారు. నా క్లయింట్ వారి తండ్రి మరణించిన అనంతరం అతని వ్యక్తిగత వస్తువులు మరియు దాక్యుమెంట్లను పరిశీలించి అధీనములోకి తీసుకున్నప్పుడు వారి మరణించిన తండ్రికి చెందిన పైన తెలిపిన ఒరిజినల్ దాక్యుమెంట్లు పోయినవని కనుగొన్నారు మరియు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ వాటి ఆచూకీ తెలియలేదు.
అందువలన సాధారణ ప్రజానీకానికి మరియు సంబంధితులందరికీ తెలియజేయడం ఏమనగా, పైన తెలిపిన దాక్యుమెంట్లు దొరికినట్లయితే వాటిని దిగువ సంతకందారుకు అందజేయవలసిందిగా కోరడమైనది.
సం/- వి. శ్రీహరి, న్యాయవాది నెం.12-13-829/4, స్ట్రీట్ నెం.1, లేన్-2, కిమ్టీ కాలనీ, తార్నాక, సికింద్రాబాద్-500017. ఫోన్ నెం.9948098635.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-JUDICIAL MAGISTRATE OF FIRST CLASS; AT :: MALKAJGIRI
O.S.No. 714 of 2026
BETWEEN:-
1.KHAMBHAM SUGUNA, W/o: Late K Satyanarayana, Age: 55 years, Occ: Housewife,
2.KHAMBHAM VENKATA DEEPAK SAI, S/o: Late K Satyanarayana, Age: 29 years, Occ: Student, (Rep. by Khambham Suguna, mother of the Plaintiff No.2)
3. KHAMBHAM CHAITANYA, S/o: Late K Satyanarayana, Age: 25 years, Occ: Student,
4. KHAMBHAM AJITH KUMAR, S/o: Late K Satyanarayana, Age: 23 years, Occ: Student,
5. KHAMBHAM LAXMI, W/o: Late K Venkataiah Age: 90 years, Occ: Housewife.
All the above are resident of H.No.37-94/6, Road No.1, Madhura Nagar Colony, Behind Hanuman Temple, Neredmet X Road, Medchal-Malkajgiri District, Telangana State-500056. .....Plaintiffs
AND
1. The Tahsildar, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District, Telangana State.
2. All Concerned ......Defendants
To,
All Concerned
Please take notice that the above suit is filed by the Plaintiffs to declare them as the only Legal Heirs of Late Satyanarayana Khambham and the same have been posted to **08.09.2026.** If any person/ persons having any objections/claims kindly appear either in person or through Counsel in the above said court at **10:30 A.M.,** on the aforementioned date. Otherwise, the matter will be decided accordingly.
// By Order of the Hon'ble Court //
Sd/- D. NAVEEN KANTH, ADVOCATE
Office at: H.No: 32-67-87/1,Santosh Colony, R.K.Puram, Secunderabad, Telangana State-500 056.
(COUNSEL FOR THE PLAINTIFFS)

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE - CUM - IX ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, AT: MEDCHAL
O.S. No. 584 OF 2026
Between:
1. **Smt. B.Dhanna Bai** W/o. Late Pardeshi Bhagguram,
2. **Sri Pardeshi Mohan Singh,** S/o. Late Pardeshi Bhagguram,
3. **Sri Pardesh Himmath Singh,** S/o. Late Pardeshi Bhagguram,
4. **Sri Pardeshi Man Singh,** S/o. Late Pardeshi Bhagguram,
All are R/o 21-82,10th Cross,Uttam Nagar, Malkajgiri, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District, Telangana – 501401. ...PLAINTIFFS
AND
1. **The Tahsildhar,** Medchal Mandal, Medchal-Malkajgiri District.
2. **All Concerned** ....DEFENDANTS
To,
ALL CONCERNED
Please take notice that the above named Plaintiffs have filed above suit for declaration, declaring them as legal heirs of the deceased LATE **BHAGGURAM @ BHAGGURAMSITARAM,** who died intestate on 10-12-2016. The above suit is posted to **29/09/2026** for your appearance. You are hereby summoned to appear either in person or through an Advocate with your defence, if any at 10.30 AM on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and decided exparty.
(BY ORDER OF THE COURT)
M/s. V. SRIKANTH, K.ROHIT, Advocates, H.No.2-10-6/61, Rukmini Enclave, Bolaram, Alwal Mandal, Malkajgiri, Medchal-Malkajgiri District-62. **Cell: 98490 39638**

PUBLIC NOTICE
Notice is hereby given to the general public that our client Sri Syed Ehteshamuddin Hashmi, S/o. Syed Faheemuddin, aged about 40 years, Occ: Business, R/o. H.No. 12-2-418/1/2, Vishwas Nagar Colony, Gudimalkapur, Hyderabad, Telangana, intends to purchase land admeasuring Ac.0.20 guntas in Sy.No. 105/RU, situated at Mohammedapur Village, Kondapur Mandal, Sangareddy District, Telangana. The said property is represented to be owned and possessed by Sri Golla Adavaiah, S/o. Golla Laxmaiah, aged about 67 years, Occ: Agriculture, R/o. H.No. 1-47, Mohammedapur Village, Kondapur Mandal, Sangareddy District, Telangana, who has agreed to sell the said property to our client and has received part of the sale consideration.
Any person(s) having any right, title, interest, claim, lien, charge, mortgage, agreement, encumbrance or objection in respect of the above property may intimate the same to the undersigned, along with supporting documentary evidence, within 15 days from the date of publication of this notice. If no such claim or objection is received within the stipulated period, our client shall proceed with the proposed purchase and registration of the property, and any claim or objection raised thereafter shall not be entertained.
Sd/- J. SATYA RAMESH Advocate # 1-1-336/118/A/1, First Floor, Vivek Nagar, Chikkadapally, Hyderabad - 500020. Ph: 9000931112.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE AT SIDDIPET
S.O.P.No. 4 OF 2026
Between:
Gudla Srinivas ...Petitioner
AND
Employees Provident Fund Organization and another ...Respondents
NOTICE
To,
D2 Whom so ever it may Concern
Please take notice that the above named Plaintiff is filed a suit for Succession of Leal Heirs of the deceased Late Gudla Bal Rajaiah (Died on 22-12-2025) and Gudla Jayalaxmi (Died on 22-08-2025) Both addressed were R/o. H.No. 11-2-62 Bharat Nagar Siddipet Town and District. The Above case is posted on 03-09-2026
If any person having any objection in the above case they can appear before the said court on **03-09-2026 at 10:30 AM** either in person or through an advocate and made claim or else matter would be decided as per the law.
"By the order of the Court
Sd/- MD KAREEM Advocate Siddipet Cell: 9052315786

PUBLIC NOTICE
IN THE COURT OF HON'BLE Ist JUNIOR CIVIL JUDGE: CCC AT SECUNDERABAD
O.S.NO. 539 OF 2026
Between:
Marpadi Amarnath and another ...Plaintiffs
And
1. All Concerned
2. The Tahsildar, Musheerabad, Telangana-500080. ...Defendants
Please take notice that the petitioner has filed the above suit to declare the plaintiffs as the legal heirs of Late M Hanumantha Rao and M Chandravadanavide O.S. No 539 of 2026 on **01-09-2026** on the file of Ist Junior civil judge, city civil court, Secunderabad, Any persons having objections may appear before the above-named court at **10.30 am** on the said date either in person or through an advocate, failing which the matter will be heard ex-parte and orders will be passed on merits. Hence this notice.
//BY THE ORDER OF THE COURT//
Sd/- Narayandas Jhawar Megha Jhawar Advocates Goshamahal, Hyderabad, Telangana. Cell: 9440009495, 9908336554

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE ACCIDENTS CLAIM TRIBUNAL CUM DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT : AT : L.B.NAGAR
M.V.O.P. No. 530 OF 2023
Between:
Sykam Ayappa ...Petitioner
AND
Syed Meer & others ...Respondents
To
R1). Syed Meer S/o Syed Shabbir, Aged about 40 years, occ: Business, R/o. 6-95/3, Rajiv Gandhi Nagar, Saroornagar, Falaknuma, Hyderabad.
R3). Muvva Harsha Sai S/o Srinivas Rao, Aged about 23 years, occ: Student R/o Karthika Mens PG Hostel, Temple Bustop, 3rd Phase, KPHB, Kukatpally, Hyderabad. ...Respondents No.1 and 3
NOTICE
It is hereby informed to both of you, that the Petitioner filed the above Petition for compensation, through M.V.O.P.No. 692 of 2025 on the file of the Hon'ble II ADDITIONAL DISTRICT Judge, R.R. District and the matter is posted for your appearance in the above O.P., the matter is posted to **25-09-2026 at 10.30 A.M.** Therefore, you both may appear before this Hon'ble court either personally or through authorized counsel or otherwise, the matter will be adjudicated in due process of law.
//By the Order of the Hon'ble Court//
G.RATNAM REDDY Advocate 11-6-227, Pochamma Bagh, Beside GHMC, Saroornagar, R.R.Distrct, Hyd-500035.

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE ACCIDENTS CLAIM TRIBUNAL CUM DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT : AT : L.B.NAGAR
M.V.O.P. No. 692 OF 2025
Between:
Jakkula Veena ...Petitioner
AND
Gadee Rambabu & others ...Respondents
R1). Gadee Rambabu S/o Not known, Aged about 40 years, occ: Driver, R/o H.No. 15-26-265, Road No.2, KPHB Colony, R.R.District-500072.
R2). Megavath Gopal S/o M.Shivaram, Aged about 45 years, occ: Driver, R/o H.No. 3-18, Allipur, Ratnapur, Shivampet, Medak District-502313.
R4). Varma Shankar Singh S/o Fekan Singh, Aged about 25 years, occ: Driver, R/o Gandimaisamma, Medchal Malkajgiri District. ...Respondent No.1
NOTICE
It is hereby informed to both of you, that the Petitioner filed the above Petition for compensation, through M.V.O.P.No. 692 of 2025 on the file of the Hon'ble II ADDITIONAL DISTRICT Judge, R.R. District and the matter is posted for your appearance in the above O.P., the matter is posted to **03-09-2026 at 10.30 A.M.** Therefore, you both may appear before this Hon'ble court either personally or through authorized counsel or otherwise, the matter will be adjudicated in due process of law.
//By the Order of the Hon'ble Court//
G.RATNAM REDDY Advocate 11-6-227, Pochamma Bagh, Beside GHMC, Saroornagar, R.R.Distrct, Hyd-500035.